GOVERNMENT ORIENTAL MANUSCRIPT LIBRARY
INDEXING FOR TELUGU MANUSCRIPT

Sl. No.	Particulars	Details
1	Language	TELUGU
2	Material	Paper Mss.
3	Bundle Number	TEL B 0281
4	Work Number	D 1584
5	Page No (From... To)	1 to 15
6	Name of the Work	DASARATHI SATAKAM
7	Subject	DASARATHI PADHYAMULU

14-1-65.

1.a. హరిశ్చంద్ర కథ ... ... డి.1211

77.a. వల్లీభాంబా పరిణయము .. డి. 73[illegible]

165.a. పరమ భాగవత విలాసము } డి.3193
(… చరిత్ర)

181.a. ~~డి … సంపూర్ణ~~

185.a. సారంగధర చరిత్ర ... ... డి.1896

211.a వల్లీభాంబా పరిణయము సంపూర్ణ.737.

222.a. రాధా మాధవ విలాసము .1932.

246.a. తాళ్ళపాస్త్రి శతకము .. డి.1520

267.a. కోం శ్రీకృష్ణ మంజరి. డి. 2886

278.a. అరుణాచల మంజరి. డి.2888

292.a. దాశరథి శతకము. డి.1584.

దాశరథీశతకం

Dāsaradhi
śatakam.

D. 1584
B. ~~284~~
D. 281

Dāsaratha

jātakam.

D.1584

B.284

P.291

శ్రీరాములు

శుభమస్తు - అవిఘ్నమస్తు

శ్రీశారదాంబాయైనమః

౧ శ్రీరఘురామచారుతులసీదళదామశమక్షమాదిశృం
గారగుణాభిరామత్రిజగన్నుతశౌర్యరమాలలామదు
ర్వారకబంధరాక్షసవిరామజగజ్జనకల్మషార్ణవో
త్తారకనామభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౨ రామవిశాలవిక్రమపరాజితభార్గవరామసద్గుణ
స్తోమపరాంగనావిముఖసువ్రతకామవినీలనీరద
శ్యామకకుస్థవంశకలశాంబుధిసోమసురారిదోర్బలో
ద్దామవిరామభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౩ అగణితసత్యభాషశరణాగతపోషదయాలసజ్ఝరీ
విగతసమస్తదోషపృథివీసురతోషత్రిలోకపూతకృ
ద్గగనధునీమరందపదకంజవిశేషమణిప్రభాధగ
ద్ధగితవిభూషభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

దాశరథీశతకం

౪ శ్రీరమణీయహారయతసీకుసుమాభశరీరభక్తమం
దారవికారదూరపరతత్త్వవిహారత్రిలోకచేతనా
ధారదురంతపాతకవితానవిదూరఖరాదిదైత్యకాం
తారకుఠారభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౫ శ్రీదసనందనాదిమునిసేవితపాదదిగంతకీర్తిసం
పాదసమస్తభూతపరిపాలవినోదవిషాదవల్లికా
చ్ఛేదధరాధినాథకులసింధుసుధాకరపాదభక్తచే
తోదరమోదభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౬ రంగదరాతిభంగఖగరాజతురంగవిపత్పరంపరో
త్తుంగతమఃపతంగపరితోషితరంగదయాంతరంగస
త్సంగధరాత్మజాహృదయసారసభృంగనిశాచరాబ్జమా
తంగశుభాంగభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౭ కనకవిశాలచేలభవకాననశాతకుఠారధారస
జ్జనపరిపాలశీలదివిజస్తుతసద్గుణకాండకాండసం
జనితపరాక్రమక్రమవిశారదశారదకందకుందచం
దనఘనసారకీర్తిభరదాశరథీకరణాపయోనిధీ

దాశరథీశతకం

౮ దురితలతాలవిత్రఖరదూషణకాననవీతిహోత్రభూ
భరణకళావిచిత్రభవబంధవిమోచనసూత్రచారువి
స్ఫురదరవిందనేత్రఘనపుణ్యచరిత్రవినీలభూరికం
ధరసమగాత్రభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౯ శ్రీరఘువంశతోయధికిశీతమయూఖుడవైనమీపవి
త్రోరుపదాబ్జములేవికసితోత్పలచంపకవృత్తమాధురీ
పూరితవాక్ప్రసూనములబూజలొనర్చెదచిత్తగింపుమీ
తారకనామభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౧౦ ఆర్యులకెల్లమ్రొక్కివినతాంగుడనైరఘునాథభట్టరా
చార్యులకంజలెత్తికవిసత్తములన్వినుతించికావ్యసా
కార్యములబ్బునెన్నశతకంబొనగూర్చిరచింతునేడుతా
త్పర్యమునన్గ్రహింపుమదిదాశరథీకరుణాపయోనిధీ

౧౧ తరణికులేశనానుడువుతప్పులుగల్గిననీదునామస
త్కరచితమైనకావ్యముపవిత్రముగాదెవియన్నదీజలం
బరుగుచువంకలైనమలినాకృతిబారినదన్మహత్త్వముం

దరమెగణింపనేరనిదాశరథీకరుణాపయోనిధీ

౧౨ మసగానిరేగుబంట్లకునుమాన్యకవులెవెలబోసినట్లుదు
ర్వ్యసనముజెందికొన్నముదురాత్ములకిచ్చితిమోసమయ్యెనా
రసనకుపాంతవృత్తిసుకరంబుగజేకురునట్లువాక్సుధా
రసమునుజిల్కుభద్రముఖరంగమునందునటింపవయ్యసం
తసమునజెందిభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౧౩ పండితరక్షకుండఖిలపాపవిమోచనుడబ్జసంభవా
ఖండలపూజితుండుదశకంఠవిలుంఠనచండకాండుడో
దండకశాప్రవీణుడనుతావకకీర్తివధూటికిత్తుపూ
దండలుగాంగనాకవితదాశరథీకరుణాపయోనిధీ

౧౪ గురుతరమైనకావ్యరసగుంభనకబ్బురమందిముష్కరుల్
సరసులమాడ్కిసంతసిలజాలరుగాడశశాంకచంద్రికాం
కురములనబ్జరాంతమణికోటిస్రవించినభంగివింధ్యభూ
ధరమునజారునేశిలలుదాశరథీకరుణాపయోనిధీ

౧౫ అజునకుతండ్రివయ్యుసనకాదులకుంబరతత్త్వమయ్యుస

ద్విజమునికోటికెల్లపరదేవతవయ్యుదినేశవంశభూ
భుజులకుమేటివయ్యుపరిపూర్ణుడవైవెలుగొందుపక్షిరా
డ్ధ్వజమిముబ్రస్తుతించెదనుదాశరథీకరుణాపయోనిధీ

౧౬ పాలికినన్మదాలాంఛముననర్థముజేకురుభంగిదప్పుచే
నలమటజెందువానికిసురాపగలోజలమబ్బినట్లుదు
ష్కలినమనైనవారినగుమర్త్యునినన్నగూర్చినేమయిం
దలపుఘటింపజేసితివిదాశరథీకరుణాపయోనిధీ

౧౭ శ్రీరమసీతగాగనిజసేవకబృందమువీరవైష్ణవా
చారజనంబుగాగవిరజానదిగాంతమిగావికుంఠము
న్నారయభద్రశైలశిఖరాగ్రముగావసియించుచేతనా
ధారకమైనవిష్ణుడవుదాశరథీకరుణాపయోనిధీ

౧౮ కంటినదీతటంబుబొడగంటినిభద్రనగాధివాసముం
గంటినిలాతనూజనురుకార్ముకమార్గణశంఖచక్రముల్
గంటినిమిమ్ములక్ష్మణునిగంటికృతార్థుడనైతినోజగ
త్కంటకదైత్యనిర్దళనదాశరథీకరుణాపయోనిధీ

౧౯ కాంజకతర్కవాదమనుగుద్దలిచేపరతత్వభూమిఖన్
రంజిలద్రవ్వికన్గొననిరామనిధానమునేడుభక్తిసి
ద్ధాంజనమందుహస్తగతమయ్యెభళీయనగామదీయవ
ర్తాంజమునర్ణవసింపుమికదాశరథీకరుణాపయోనిధీ

౨౦ రాముడుఘోరపాతకవిరాముడుసజ్జనకల్పవల్లికా
రాముడుషడ్వికారరజయరాముడుసాధుజనావనవ్రతో
ద్ధాముడురాముడేపరమదైవముమాకనిమీయడుంగు గం
దామరలేభజించెదనుదాశరథీకరుణాపయోనిధీ

౨౧ చక్కెరవీడిచేదుదినజాలినకైవడిమానవాధముల్
పెక్కురుపెక్కుదైవములవేమరుగొల్చెదరట్లకాదయా
మ్రొక్కిననీకెమ్రొక్కవలెమోక్షముసంగిననీవెయీవలెం
దక్కినమాటలేమిటికిదాశరథీకరుణాపయోనిధీ

౨౨ రామహరేకకుత్స్థకులరామహరేరఘురామరామశ్రీ
రామహరేయటంచుమరిరంజిలభ్రేకగళంబులీలనీ
నామముసంస్మరించినజనంబుభవంబెడబాసితత్పురం

ధామనివాసులౌదురటదాశరథీకరుణాపయోనిధీ

౨౩ రాకలుషంబులెల్లబయలంబడద్రోచినమాకవాటమై
దీకొనిప్రోచునిక్కమనిధీయుతులెన్నతదీయవర్ణముల్
గైకొనిభక్తిచేనుడువగానరుగాకవిపత్పరంపరల్
దాకొనునేజగజ్జనులదాశరథీకరుణాపయోనిధీ

౨౪ దారుణపాతకాబ్ధికిసదాబడబాగ్నిభవాఖ్యలార్తివి
స్తారదవానలార్చికిసుధారసవృష్టిదురంతదుర్మతా
చారభయంకరాటవికిచండకఠోరకుఠారధారనీ
తారకనామమెన్నకొనదాశరథీకరుణాపయోనిధీ

౨౫ ఘోరకృతాంతవీరభటకోటికిగుండెదిగుల్దరిద్రతా
కారపిశాచసంహరణకార్యవినోదివికుంఠమందిర
ద్వారకవాటభేదినిజదాసజనావళికెల్లప్రొద్దునీ
తారకనామమెన్నుకొనదాశరథీకరుణాపయోనిధీ

౨౬ ముదమునకాటపట్టుభవమోహమదద్విరదాంకుశంబు సం
పదలకొటారుకోరికలపంటపరంబునకాదిపైరులం

న్నదనజ్జయించుత్రోవవిపదబ్ధికినావగదాసదాభవ
చ్ఛిదములనామసంస్మరణదాశరథీకరుణాపయోనిధీ

౨౭ హరునకునవ్విభీషణునకద్రిజకుందిరుమంత్రరాజమై
కరికినహల్యకున్ద్రుపదకన్యకునార్తిహరించుచుట్టమై
పరగినయట్టినీపతితపావననామమునాదుజిహ్వపైనిరం
తరమునటింపజేయగదెదాశరథీకరుణాపయోనిధీ

౨౮ పరమదయానిధేపతితపావననామహరేయటంచుసు
స్థిరమతులైసదాభజనసేయుమహాత్ములపాదధూళినా
శిరమునదాల్తుమీరటకుజేరకుడంచుయముండుకింకరో
త్కరములకానబెట్టునటదాశరథీకరుణాపయోనిధీ

౨౯ ముప్పునకాలకింకరులుముంగిటనిల్చినవేళరోగముల్
కొప్పరమైనచోకఫముకుత్తుకనిండినవేళబాంధవుల్
గప్పినవేళమీస్మరణకల్గునొకల్గదొనాటికిప్పుడే
తప్పకచేతుమీభజనదాశరథీకరుణాపయోనిధీ

౩౦ చక్కెరలప్పపున్నిగులజుఱ్ఱినకెంజిగురాకుమేవికెం

జొక్కపుగుంపులోతేనియజొక్కియుచుక్కినలేరుగాకనే
తక్కఈరామనామమధురామృతమానినకింతసొక్కిమా
తక్కినమాధురీమహిమదాశరథీకరుణాపయోనిధీ

౩౧ చిక్కనిపాలపైమిసిమిజెందినమీగడపంచదారతో
మెక్కినభంగిమీవిమలమేచకరూపసుధారసంబునా
మక్కువపళ్లెరంబునసమాహితదాస్యమనేటుదోయిటన్
దక్కినటుంచుజుఱ్ఱెదనుదాశరథీకరుణాపయోనిధీ

౩౨ జుఱ్ఱెదమీకథామృతముజుఱ్ఱెదమీపదకంజతోయమున్
జుఱ్ఱెదరామనామమునజొబ్బిలుచున్నసుధారసంబునే
జుఱ్ఱెదజుఱ్ఱుజుఱ్ఱుమనుచుఱ్ఱులెగానువారిపథంబుగాన్పవే
తుఱ్ఱులతోటిపాత్రుడకదాశరథీకరుణాపయోనిధీ

౩౩ విన్నపమాలకించురఘువీరనహింప్రతిలోకమందునా
కన్నదురాత్ముడుంబరమకారుణికోత్తమవేల్పులందునీ
కన్నమహాత్ముడుంబతితకల్మషదూరుడులేడుగానవి
ధ్వన్నుతనీవెనాకుగతిదాశరథీకరుణాపయోనిధీ

౩౪ అండజవాహ నిన్నుహృదయంబున నమ్మినవారిపాపముల్
కొండలవంటివైన వెసగూలి నశింపకయున్నె సంతతా
ఖండలవైభవోన్నతులుగల్గకమానునె మోక్షలక్ష్మికై
దండయొసంగకున్నె తుదిదాశరథీకరుణాపయోనిధీ
౩౫ దురితగతానుసారఖవదుఃఖకదంబము రామనామభీ
కరకరవాలతిచే దెగివకావకలైచనకుండనేర్చునే
దరికొనిమండుచండశిఖిదార్చ్యానిసేశలఘ్వాదికేటకో
త్కరములిలీనమైచనదె దాశరథీకరుణాపయోనిధీ
౩౬ ఖండనభీముడార్త్రజనబాంధవుడుజ్జ్వలబాణతూణకో
దండకళాప్రచండభుజతాండవకీర్త్తికిరామమూర్త్తికిన్
రెండవసాటిదైవ్యమికలేరనుచుంగడగట్టిభేరికా
దాండదదాండదాండనినదంబులజాండమునిండమత్తవే
దండమునెక్కిచాటెదనుదాశరథీకరుణాపయోనిధీ
౩౭ హలికులిశాంకుశధ్వజశరాసనశంఖరథాంగకల్పకో
జ్వలజలజాతరేఖలనుసాంకములైకనుపట్టుచున్నమీ
కలితపదాంబుజద్వయముగౌతమపత్నికొసంగినట్లునా

తలపునజేర్చి కావగదె దాశరథీకరుణాపయోనిధీ
౩౮ ఖేలనవక్త్రలోలమణికీలితకాంచనకుండలప్రభా
జాలయశోవిశాలధృతసారఘసాంద్రపటీరచారుజం
బాలవిశిష్టధర్మపరిపాలనశీలవినీలనిర్జితో
త్తాలతమాలభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ
౩౯ లాలితగానలోలపదలాలితకావ్యరసానుకూలప్ర
క్షాళితఘోజనోత్థలుప్తకర్దమజాలవిపక్షమూలకు
ద్దాలదయాలవాలభయతాపనివారకశీలసజ్జనా
పాలనశీలభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ
౪౦ భూపలలామ రామ రఘుపుంగవ రామ త్రిలోకరాజ్యసం
స్థాపనరామ మోక్షఫలదాయక రామ మదీయపాపముల్
బాపగదయ్య రామ మిముబ్రస్తుతిజేసెదనయ్య రామసీ
తాపతి రామభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ
౪౧ భూపకులప్రదీపమణిభూషణకాంతికలాపఖండనో
క్షేపితదివ్యచాపజగదస్త్రవనీయుమవారిప్రతాపసం
తాపితవైరిభూపవిగతప్రకటాఖిలపాపపుణ్యసం

స్థాపనరాజ్యభారధురగిరిదాశరథీకరుణాపయోనిధీ
౪౨ పెంపునతల్లివై కలుషబృందసమాజము నెందకుండర
క్షింపనుదండ్రివై మెయివసించుదశేంద్రియరోగముల్నివా
రింపనువెజ్జువై కృపగురించిపరంబుతిరంబుగాగస
త్సంపదలియ్యనీవెగతిదాశరథీకరుణాపయోనిధీ
౪౩ భానుడుతూర్పునందుకనుపట్టినపావకచంద్రతేజముల్
హీనతజెందినట్లుజగదేకవిరాజితమైననీపద
ధ్యానముసేయుచున్నపరదైవమరీచులడంగకుండునే
దానవగర్వనిర్దళనదాశరథీకరుణాపయోనిధీ
౪౪ కుక్షినజాండపంక్తులొనగూర్చిచరాచరజంతుకోటులన్
రక్షణజేయుతండ్రివిపరంపరనీతనయుండనైననా
పక్షమునీవుగావలదెపాపములెన్నియొనర్చినన్జగ
ద్రక్షకకర్తవీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౪౫ దీక్షవహించినాకొలదిదీనులనెందరగాచితోజగ
ద్రక్షకతొల్లియాద్రుపదరాజతనూజదలంచినంతనే
యక్షయమైనవల్వలిడితక్షణమానమురక్షించిప్ర
త్యక్షముగావదేమిటికిదాశరథీకరుణాపయోనిధీ

౪౬ గద్దరియోగివృత్కమలగంధరసాంమభవంబుజెందుపె
న్నిద్దపుగండుతేటిధరణీసుతకౌగిటిపంజరంబునన్
ముద్దులుగుల్కురాచిలుకముక్తినిదానమరామరాగడె
తద్దయునేడునాకడకుదాశరథీకరుణాపయోనిధీ
౪౭ కలియుగమర్త్యకోటినినిగానగలేనివిధంబొభక్తవ
త్సలతవహింపవోచటులసాంద్రవిపద్దశవార్ధిగ్రుంకుచో
పిలిచినబల్కవింతమరుపేనరులిట్లనరాదుగాకనీ
తలపునలేదెసీతచెరదాశరథీకరుణాపయోనిధీ
౪౮ సలలితరామనామజపసారమెరుంగనుకాశికాపురీ
నిలయుడగానుమీచరణనీరజరేణుమహాప్రభావమున్
దెలియనహల్యగానుజగతీధవనీదగుసత్యవాక్యమున్
దలపగరావణాసురునితమ్ముడగానుభవద్విలాసముల్
దలచినుతింపనాతరమెదాశరథీకరుణాపయోనిధీ
౪౯ ఖరకరవంశజావినుమఖండితభూతపిశాచఢాకినీ
జ్వరపరితాపసర్పభయవారణమైనభవత్పదాబ్జవి
స్ఫురదురువజ్రపంజరముజొచ్చితినీయెడజేసిమానవో
త్కరభిరుదాంకమేమరకుదాశరథీకరుణాపయోనిధీ

౨౦ సూరిజనుల్ దయామతులు సూనృతవాదులు లుబ్ధమానవుల్
వీరపతివ్రతాంగనలు విప్రులు గోవులు వేదములే మహిన్
భారముదాల్పుగా జనులు పావనమైన పరోపకారస
త్తారత మెరుంగ తేరకట దాశరథీ కరుణాపయోనిధీ

౨౧ భ్రమరము కీటకంబుఁగొని పోల్చి కిరుఝ్ఝుంకరణోపకారియై
భ్రమరముగా నొనర్చునని పల్కుట చేసి భవాదిదుఃఖసం
తమము డలించి భక్తిసహితంబుగు జీవుని నీస్వరూపత
త్త్వమునఁ దరించు టెట్టిదు దాశరథీ కరుణాపయోనిధీ

౨౨ మామకపాతకవ్రజము మాన్పనగణ్యము చిత్రగుప్తులే
మే మనవ్రాతు రోశమనుడే మివిధించునొ కాలకింకర
స్తోమము నర్చ్చుతేమొ వినచొప్పుడదంతకముక్క దీనచిం
తామణి వెట్లుఁగాచెదవొ దాశరథీ కరుణాపయోనిధీ

౨౩ పాతకులైన మానవులపాత్రులుగా రెతలంచి చూడఁడ
ప్రాతికిఁ గల్గె పావనమరాంతికి రాజ్యసుఖంబుఁ గల్గదు
ర్జాతికిఁ పుణ్యమబ్బె కపిజాతి మహాత్వము జెందె గావునన్

దాశరథీశతకం

దాతవు యెట్లువారలకు దాశరథీ కరుణాపయోనిధీ

౨౪ జారసి నరాయముల్ ముదిమి జొచ్చిన జూచి ప్రభుత్వముల్ సిరుల్
మెరుపులుగాఁగఁ జూచి మఱిమేదినిలో తమతోటివారు ముం
దరుగుట జూచి తారు తెగునాయువెరుంగక మోహపాశముల్
దరగని వారికేది గతి దాశరథీ కరుణాపయోనిధీ

౨౫ అంచితమైన నీదు కరుణామృతసారము నాదుపైని ప్రో
క్షించితె జాలుఁగాని నిరసించెద నాదురితంబులెల్ల దూ
లించెద వైరివర్గ మెడలించెద కోర్కుల నీదు బంటనై
దంచెద కాలకింకరుల దాశరథీ కరుణాపయోనిధీ

౨౬ వారిచరావతారమున వారిధిలో జొరబారి క్రోధవి
స్ఫారగుణోన్నయూ నిగమతస్కరవీరని శాచరేంద్రునిం
జేరి వధించి వేదములు చిక్కె దలించి విరించికిన్మవో
దార తనిచ్చితీవె కద దాశరథీ కరుణాపయోనిధీ

౨౭ పాపములొందువేళ రణపన్నగభూతభయజ్వరాదులం
దాపదనొందువేళ భరతాగ్రజ మిమ్ము భజించువారికిం
బ్రాపుగ నీవు తమ్ముడు రుపక్షయులంజనితద్విపత్రిసం

తాపము మాన్పినాతువపుడ దాశరథీ కరుణాపయోనిధీ

౫౮ నీసవరాజ్యంబు సార్థినము నీవిశిమచ్చు సుధాపయోధిప
ద్మాసనుడాత్మజుండు కమలాలయ నీప్రియురాలు నీకు సిం
హాసనమద్ధరిత్రి గొడుగాకసమబ్బులు చంద్రభాస్కరుల్
నీసుమతల్పుమాదిఫణి నీవెసమస్తముగాఁగ నట్లునీ
దాసులభాగ్యమెట్టిదన దాశరథీ కరుణాపయోనిధీ

౫౯ జలనిధిలోనదూఱి కులశైలము మీటి ధరిత్రిఁ గొమ్మునం
దలవడనాటి రక్కసుని యంగముగీటి బలీంద్రునిన్ రసా
తలమున మాటి పార్థివకదంబము గూల్చిన మేటి రామ నా
తలఁపున నాటి రాఁగదవె దాశరథీ కరుణాపయోనిధీ

౬౦ చేసితి ఘోరకృత్యములు చేసితి భాగవతాపచారముల్
జేసితినన్యదైవముల జేరి భజించిన వారిపొందు నే
జేసిన నేరముల్ దలచి చిక్కులబెట్టకుమయ్య యయ్య నీ
దాసుడనయ్య భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ

౬౧ పరధనముల్ హరించి పరభామలనంటి పరాన్నమబ్బినన్
మురిపెమెకాని మీఁదనగు మోసమెఱుంగదు మానసంబు దు

దాశరథీశతకం

స్తరమిది కాలకింకరగదాహతిఁ బాల్పడనీక నన్నునే
తరిదరిజేర్చి కాచెదవొ దాశరథీ కరుణాపయోనిధీ

౬౨ పరులధనంబు ఝూంచి పరభామల ఝూంచి హరింపగోరు మ
ద్గురుతర మానసంబనెడు దొంగను బట్టి నిరూఢదాస్యవి
స్ఫురిత వివేకపాశముల జుట్టి భవచ్చరణంబనే మరు
త్తరువున గట్టివేయగదె దాశరథీ కరుణాపయోనిధీ

౬౩ తప్పులెఱుంగలేక దురితంబులు జేసితినంటి నీవు మా
యప్పవు కావుమంటి నిక నన్యులకున్ నుదురంటనంటి నీ
కొప్పిదమైన దాసజనులొప్పినబంటుకు బంటనంటి నా
తప్పులకెల్ల నీవె గతి దాశరథీ కరుణాపయోనిధీ

౬౪ ఇతడు దురాత్ముడంచు జనులెన్నగ వీరకిగాంటి నేనెపో
పతితుడనంటి తప్పుతితపావనమూర్తివి నీవు గల్గ నే
నితరుల వేడనంటి నిహమిచ్చిన నిమ్ము పరంబొసంగుమీ
యతులిత రామనామ మధురాక్షరపాళి నిరంతరంబు హృ
ద్గతమని నమ్మికొంటి గద దాశరథీ కరుణాపయోనిధీ

౬౫ జనవరమీకథాళివినస్నైపకకర్ణములందుఘంటికా
నినదవినోదములేసలుపునీచునకుంబరమిచ్చినావు ని
న్ననయమునమ్మికొల్చినమహాత్ములకేమియొసంగెదోసనం
దనసుతమాకొసంగుమదిదాశరథీకరుణాపయోనిధీ

౬౬ అగణితజన్మజన్మదురితాంబుధిలోబహుదుఃఖవీచికల్
దెగిపడనీదలేకజగతీధవనీపదభక్తినావచే
దగిలితరింపగోరితిపదంపడినాడుభయంబుదీర్పవే
దగిచిగిచిక్కులందిడకదాశరథీకరుణాపయోనిధీ

౬౭ నేనొనరించుపాపములనేకములైననునాదుజిహ్వకుం
దానకమయ్యెనీపరమతారకమంత్రముతోటుచిల్కరా
మాననుగాంపుమన్నతుదమాటకుసద్గతిజెందెగావునం
దానతరింపగోరెదనుదాశరథీకరుణాపయోనిధీ

౬౮ రాముడుమాకవేల్పురఘురామునిభక్తిమనోరథంబు శ్రీ
రామునిసుప్రసాదము నిరంతరభాగ్యమటంచు నీఘన
శ్యామలకోమలారుణపదాంబుజములేనెరనమ్మినాడమే

క్ష్యేమభవాదిరోగములఛేతివారింపగదయ్యప్రష్కారు
ప్రామరపూజితాంఘ్రియుగదాశరథీకరుణాపయోనిధీ

౬౯ దాసినచుట్టమాశబరిదానిదయామతినేలినావుమీ
దాసునిదాసుడాగువాండు తావకదాస్యమొసంగినావునే
జేసినదోసమావినుతిజేసినకావవయన్ననే
దాసులలోననేనొకడదాశరథీకరుణాపయోనిధీ

౭౦ నెనరునబల్లునాకవితనేరుపుజాలనిజాలిమండనే
ఘనుడనిమెచ్చనీపరులుగాదననీభవమోహపాశముల్
పెనుగాననీమహత్వమిముచేర్లానిప్రస్తుతిసేయుచున్ననా
తనరినభూషణంబులివిదాశరథీకరుణాపయోనిధీ

౭౧ పట్టితిభట్టరార్యగురుపాదములిమ్మెయినూర్ధ్వపుండ్రముల్
బెట్టితిమంత్రరాజమొడిబట్టితినయ్యమకింకరాళికిం
గట్టితిబొమ్మమీచరణకంజములందుతలంపుబెట్టిపో
దట్టితిపాపపుంజములదాశరథీకరుణాపయోనిధీ

౭౨ పాండువిలాసవాసపరిపాలితపద్మభవాండభాండపిం
డాండసమూహవాంవాంచరణాంచితరాజ్ఞికిరీటకోటి

ఖండకతోరవీర నిజదాసజనావనకార్యధుర్యమా
ర్తాండకులీనమానఘన దాశరథీకరుణాపయోనిధీ

౨౩ వలదుపరాకుభక్తజనవత్సల నీచరితమ్ము వమ్ముగా
వలదుపరాకు నీబిరుదు వజ్రమువంటిది కావకూరకే
వలదుపరాకు నాదురితవార్ధికి దెప్పవుగా మనంబునం
దలతుసుమీ నిరంతరము దాశరథీకరుణాపయోనిధీ

౨౪ జలనిధితేలమొక్కె మొగిచక్కిని దివ్వెశరంబు రాతినిం
పలరగచేసె నాతిగపదాబ్జపరాగము మించరిత్రముల్
జలజభవాదినిర్జరులు సన్నుతిసేయగజాలరెరికెక్
దలపనగణ్యమయ్యె నిదె దాశరథీకరుణాపయోనిధీ

౨౫ చరణముసోకినట్టి శిలజవ్వనిరూపగుటొక్కవింతసు
స్థిరముగనీటిపై గిరులు తేలినదొక్కటి వింతగాకమీ
స్మరణదనర్చుమానవులు సద్గతిజెందుటలెంతవింత యా
తరణికులేశ భద్రగిరి దాశరథీకరుణాపయోనిధీ

౨౬ కోతికి శక్యమా యసురకోట్లజయింపజయించెబోనిజం
బాతనిమేన శీతకరుడౌ నెదవానలుడట్టివింతమా

సీతపతివ్రతామహిమ సేవకుభాగ్యము నీకథామహా
ధాతకుశక్యమా పొగడ దాశరథీకరుణాపయోనిధీ

౨౭ దైవముతల్లిదండ్రి తగుదాతగురుండు సఖుండు నిన్నెకా
భావనజేయుచున్నతరి పాపములెల్ల మనోవికారదు
ర్భావితుజేయుచున్న విధిపాపము తప్పిననుకావుమీజగ
త్పావనమూర్తి భద్రగిరి దాశరథీకరుణాపయోనిధీ

౨౮ వారిపదక్షిత్రింద్రియజయరూప్యేతుకుత్రముడెంద్రియంబులీ
మరువకనిల్వనూదినను మధ్యముడింద్రియపారవశ్యుడై
పరగినచో నికృష్టుడనిపల్కగ దుర్మతినైన నన్ను నా
దరమున నెళ్లుగాచెదవొ దాశరథీకరుణాపయోనిధీ

౨౯ వనకరిచిక్కె మైనసకు వాచవికిం జెడిపోయె మీను తా
వినకనె చిక్కె జిల్వ వను వేదురుజెందెను సిళ్లతావిలో
మనికిననంచ తేటి తరమా యిరుమూంటినిగెల్వనైదు సా
ధనములనీవె కావనగు దాశరథీకరుణాపయోనిధీ

౩౦ కరములుమీకు మ్రొక్కులిడ కన్నులుమిమ్ముగనంగ జిహ్వమీ
స్మరణదవిర్పవీనులు భవత్కథలున్వినుచుండ నాసమీ

యరుతనుజెప్పుపూసరులకాసగానంబరవార్థిసాధనో
త్తరమతిజేయవేశ్వపనుదాశరథీకరుణాపయోనిధీ
౮౧ నీసతికల్మలియ్యగడునెవ్వరిలోకమకల్మషంబుగా
నీసుతజేయుపావనమునిర్మితకార్యధురీణదక్షతా
నీసుతుడిచ్చునాయువులునిన్నుభజించినగల్గకుండునే
దాసులకీప్సితార్థములుదాశరథీకరుణాపయోనిధీ
౮౨ చిరుతరభక్తినొక్కతులసీదళమర్పణసేయువాడుఖే
చరగరుడోరగప్రముఖసంఘములోవెలుగుఁసదాభవ
స్ఫురదరవిందపాదములపూజలొనర్చినవారికెల్లత
త్పురమరచేతిధాత్రిగదదాశరథీకరుణాపయోనిధీ
౮౩ తరువులుబూచికాయలగుతత్కుసుమంబులుపూజగాంభవ
చ్చరణముజేరెదాసులకుసారములైధనధాన్యరాసులై
కరిభటఘోటకాంబరనికాయములైవిరజానదీసము
త్తరణమొనర్చుచిత్రమిదిదాశరథీకరుణాపయోనిధీ
౮౪ కరమనురక్తిమందరముగవ్వముగానవినాకత్రాడుగా
జారకానిదేవదానవులుదుగ్ధపయోధిమధించునప్పుడా

ధరణిచలించిలోకములుతల్లడమందగకూర్మమైధరా
ధరముధరించితీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౮౫ ధారుణిచాపచుట్టునవిధంబునగైకొనిపోవునేత్రుడ
వ్వారిధిలోనడాగినసువానివధించివరాహమూర్తివై
ధారుణితాంయుక్తైవడెనిదక్షిణశృంగమునంధరించివి
స్తారమొనర్చితీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౮౬ పెటపెటనుప్పుగంబమునభీకరదంష్ట్రనఖాంకురప్రభా
పటలముగప్పునుప్పతిలిభండనవీధిన్నృసింహాకేలవి
స్ఫుటపటుశక్తిహేమకసిపుంవధియించిసురారిపట్టినం
తటుగృపజూచితీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౮౭ పదయుగళంబుభూగగనభాగములన్వెసనూదివిప్రవా
స్పదుడగునబ్బలీంద్రునకపాదవుచేనిలత్రొందనుత్తమా
స్పదవజగత్త్రయంబుపురుహూతునకేవెవటుండవయ్యుదు
త్సదవులవుర్వివీవెకదదాశరథీకరుణాపయోనిధీ
ఇరువదియొక్కమారుధరణీశులనెల్లవధించితత్కళే
బరరుధిరప్రవాహమునబైతృకతర్పణమొప్పజేసిభూ

సురవరకోటికిన్ముదము జూపుడభార్గవరామమూర్తివై
ధరణినెసంగితీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౮౯ దురమునదాటకందునిమిధూర్జటివిల్దునుమాడిసీతనుం
బరిణయమంది తండ్రిపనిబంచినతద్ఘనభూమికేగిదు
స్తరపటుచండకాండకలితాహతిరావణకుంభకర్ణఘూ
ధరములగూల్చితీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౯౦ అనుపమయాదవాన్వయసుధాబ్ధిసుధానిధికృష్ణమూర్తిని
కనుజుడుగాజనించికుజనావళినెల్లనడంచిరోహిణీ
తనయుడనంగబాహుబలదర్పమునన్ బలరామమూర్తివై
తనరినవేల్పవీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౯౧ సురలనుతింపగాత్రిపురసుందరులంగికరించిబుద్ధరూ
పరయగదాల్చితీవెత్రిపురాసురకోటిదవించునప్పుడా
హరునకుదోడుగారథరథాంగశరాసనబాణసాధనో
త్కరమునగూర్చితీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౯౨ సంకరవర్ణమైదురితసంకులమైనజగంబుజూచిస
ర్వంకషలీలనుత్తమతురంగమునెక్కికరాసిబూనివే

గాంకవిలాసముప్పుకలికాకృతిసజ్జనకోటికిన్నిరా
తంకముజర్చితీవెకదదాశరథీకరుణాపయోనిధీ
౯౩ నీమహనీయతత్త్వరసనిర్మలబోధకథామృతాబ్ధిలో
దాముసుగ్రుంకులీడకవృథాతనుకష్టముజెందిమానవుం
డీమహిలోనతీర్థములనెంతమునింగినదుర్వికారవా
త్సామునపంకముల్విడునెదాశరథీకరుణాపయోనిధీ
౯౪ కాంచనవస్త్రసంకలితకల్మషమగ్నిఫుటంబువెట్టివా
రించినరీతినాత్మనుగురించినదుష్కరదుర్మలత్రయం
బుంచితపూర్ణభక్తిదహనార్చిదగల్చకపాయునేకన
త్కాంచనకుండలాభరణదాశరథీకరుణాపయోనిధీ
౯౫ జీవనమింకపంకమునజిక్కినమీనుపయోధరాంబుధా
రావవాప్తమైనదింజెలగునట్లుభవంబునగ్రుంగిపాపముల్
దావలమైనబోదురితతాపపయోధిదరించువాడయా
తావకదాస్యపోతమునదాశరథీకరుణాపయోనిధీ
౯౬ వారిజపత్రమందిడినవారివిధంబునవర్తనీయమం
దారయకొంపిలోనతనువందునికమ్మరపుర్వురీతిసం

సారమునన్నేలంగుము విచారగుడై పరముందుగాదెస
త్సారమెరింగిమానవుడు దాశరథీ కరుణాపయోనిధీ

౯౭ తారకమైన మీ యడుగుదమ్ములు నెమ్మది నమ్మి సంపదల్
గోరనివారు లేమి యెడగుందనివారు భవాంబురాశిలో
దూరనివారు వర్ణగతి దూలనివారు పరంబు మెట్టుగా
తారు తెలంగువారుగద దాశరథీ కరుణాపయోనిధీ

౯౮ అల్లనలింగమంత్రిసుతు డత్రిజగోత్రజు డాదిశాఖ గం
చెల్లకులోద్భవుండన బ్రసిద్ధుడనై భవదంకితంబుగా
నెల్లకవుల్ నుతింపరచియించితి గోపకవీంద్రుద న్జగ
ద్వల్లభ నీకు దాసుడను దాశరథీ కరుణాపయోనిధీ

౯౯ సిరులిడ సీతపీడలెగజిమ్ముటకున్ హనుమంతు డార్తిపై
దరమ సుమిత్రసూతి దురితంబులు మాన్పగ రామనామమున్
కరుణదలిర్ప మానవులగావగ బన్నిన వజ్రపంజరో
త్కరముగదా భవత్కరుణ దాశరథీ కరుణాపయోనిధీ

౧౦౦ ఎంతటిపుణ్యమో శబరి యెంగిలి దింటివి వెన్నవంటినే
మంతనమెట్టిదో యుడుతమైన కరాగ్రనఖాంకురంబులన్

సంతసమొందజేసితివి సత్కులజన్మములేవి లెక్కనే
దాంత దయారసంబెగురి దాశరథీ కరుణాపయోనిధీ

౧౦౧ వాసవరాజ్యభోగసుఖవార్ధినదేలు ప్రభుత్వమబ్బినా
యాసకుమేరలేదు కనకాద్రిసమానధనంబు గూర్చినా
కాసును వెంటరాదు కననాసకుజేసిన పుణ్యపాపముల్
వీసరబోవనీవు పదివేలికజాలు భవంబునెల్లనీ
దాసునిగాగనేలుకొను దాశరథీ కరుణాపయోనిధీ

౧౦౨ ఎక్కడితల్లిదండ్రి సుతులెక్కడివారు కళత్రబాంధవం
బెక్కడ జీవుడెట్టితనువెత్తగ బుట్టుచు బోవుచున్నవా
డొక్కడె పుణ్యపాపఫలమొందిననొక్కడె కానిరాడువే
రొక్కడు వెంటనంటు భవమొల్లనయా కృపజూడవయ్యనీ
తక్కరిమాయలందిడక దాశరథీ కరుణాపయోనిధీ

౧౦౩ సిరిగలనాడు మైమఱచి చిక్కిననాడు దలంచి పుణ్యముల్
బొరిపొరిసేయనైతినని పొక్కిననగల్గునె గాలిచిచ్చుపై
కెరలినవేళ దప్పిగొని కూపసినవేళ జలంబుగోరి త
త్త్వరమున ద్రవ్వినం గలవె దాశరథీ కరుణాపయోనిధీ

౧౦౪ కలిగిభుజింపలేకపడగట్టిననూరుబవాయుప్రయాసమై
యలరినవిద్యచాళ్ళుసభనాడనినూరుపరోపకారముల్
బలుకనినూరుమిమ్మెపుడుబ్రస్తుతిసేయనినూరురెంటయిం
దలగినపండుబాండగదదాశరథీకరుణాపయోనిధీ

౧౦౫ నోచినతల్లిదండ్రికితనూభవుడొక్కడెచాలునెందుచెయ్
జాంచనివాడువేరొకడుసాంచినలేదనకిచ్చువాడునో
రాచినిజంబెకానిపలుకాండనివాడురణంబులోనమెయ్
దాచనివాడుభద్రగిరిదాశరథీకరుణాపయోనిధీ

౧౦౬ జననివయోవిలాసతనుసౌష్ఠవముల్లనసింపబుట్టిన
త్తనయులజెప్పనేలతనదాయులనర్థులదల్లిదండ్రులం
గనికరముప్పుజూంచిఘనకార్యధురంధరుడైనవాడెపో
తనయుడువంశవర్ధనుడుదాశరథీకరుణాపయోనిధీ

౧౦౭ బాంకనివాడెపాత్రుడరిపుంజములెత్తినచోటుచిప్పకన్
జంకనివాడెవీరుడనిశంబునునర్థికరంబుజాంచినం
గాంకనివాడెదాతనినుగాళ్ళభజించినవాడెపోనరా
తంకమనస్కుడెన్నగనుదాశరథీకరుణాపయోనిధీ

దాశరథీశతకం

౧౦౮ సరసునిమానసంబుసరసజ్ఞుడెరుంగకమూష్కరాధముం
డెరిగిగ్రహింపవాడెకాలనేకనివాసముగాంగదర్దురం
బరయగనేర్చునెట్లువికచాంబుజగంధరసైకసారభో
క్తరముమిళిందమొందుగ్రియదాశరథీకరుణాపయోనిధీ

౧౦౯ మనమునసూంతనంపోవణాలుమర్వకమున్నెకఫాదిరోగముల్
తనువుననంటుమేనుబిగిదప్పకమున్నెవివేకవిహీనమై
కనవినరాకతన్నయముగప్పగమున్నెనరుండుముక్తిసా
ధనమొనరింపగావలదెదాశరథీకరుణాపయోనిధీ

౧౧౦ శ్రీయుతజానకీరమణచిన్మయరూపరమేశరామనా
రాయణపాహిపాహియనిబ్రస్తుతిజేసెదనామనంబునం
బాయకకిల్బిషవ్రజముబాపనమొందగజేసిసత్కృపా
దాయుఫలంబునాకిడవెదాశరథీకరుణాపయోనిధీ

GOVERNMENT ORIENTAL MANUSCRIPTS LIBRARY